# సమదృష్టి

కంచుమర్తి వెంకటేశ్వరరావు

తను కోరుకున్నది సాధించడంలో మనిషి ఎంత కష్టపడతాడో ఆ వచ్చిందానిని కలకాలం నిలబెట్టుకోవడంలో కూడా నిరంతరం శ్రమిస్తాడు డాక్టర్ ప్రభు. అతని మంచితనంను చూసిన వారెవరైనా సరే ఇలాగే అనుకుంటారు మంచి డాక్టరుగా, మంచి మనిషిగా పేరు సంపాదించాడు

తన చదువుకు తండ్రి ఆస్తి మూడు వంతులు కరిగిపోగా ఆ మిగిలిన నాలుగో వంతు కూడా ఇచ్చి ఈ లోకంలో బాధ్యత తీరిపోయినట్లు వెళ్ళిపోయాడు అక్కా చెల్లెలు అన్నా దమ్ములు ఎవరూ లేక పోవడంతో ఉన్నదంతా తన డాక్టర్ కోర్సుకు ఖర్చు పెట్ట గలిగాడు తండ్రి అయితే అతని ఆశలకు ప్రతి రూపమైన తన అభివృద్ధిని ఏమాత్రం కూడా చూడ లేక పోయినందుకు బాధగా ఉంది

సర్జన్ అయింతర్వాత మిత్రులు గవర్నమెంట్ హాస్పిటల్‌కు ప్రయత్నం చేయమన్నారు మెరిట్ కేండేట్ కదా తొందరగా వస్తుందని

ప్రభు ఆలోచనలు వేరు

తండ్రి పేరు మీద చిన్నదైనా సరే ఆసుపత్రిని తెరవాలని అనుకోవడం తరువాయి మిత్రుల సహాయంతో తండ్రి ఇచ్చి వెళ్ళిన నాలుగో వంతు ఆస్తితో ఎనిమిది గదులున్న ఇల్లును అద్దెకు తీసుకుని హాస్పిటలుగా తీర్చి దిద్దేడు అతని హస్త వాసి మంచిదనే పేరు అతి కొద్ది రోజులకే రావడంతో పేదలు మొదలు డబ్బున్న వాళ్ళు కూడా అతని దగ్గర ట్రీట్ మెంటు తీసుకోవడంతో పేరుకు పేరు డబ్బుకు డబ్బు సంపాదించాడు

డాక్టర్ ప్రభు జీవితంలో వెన్నెల పూలు కురిపించడానికి ఇల్లాలుగా రేవతి అడుగు పెట్టింది రేవతి ఎంత అందగత్తో అంత మంచి మనసున్నది ప్రభు నుదుటి చెమటను తన చీర కొంగుతో అద్ది రిలీఫ్ నిచ్చేది గౌరవించేది



డాక్టర్ ప్రభుకు లోటు ఏముంది?

హాస్పిటల్ బిల్డింగ్ సొంతంగా కట్టించాడు

రేవతి కోరిక మీద చిన్న ఇల్లును సింపుల్‌గా, అందంగా కట్టించాడు

ఐదు సంవత్సరాలకు నగరంలో పలుకుబడి గల డాక్టరుగా ఇద్దరు పిల్లల తండ్రిగా ఉన్నత శిఖరం చేరుకున్నాడు

ఆరోజు డాక్టర్ ప్రభు ఇంటికి రాగానే మంచం మీద వాలిపోయాడు అసహనంగా అశాంతిగా ఉంది ప్రభుకు భర్తను ఆస్థితిలో ఎప్పుడూ చూడని రేవతి నెమ్మదిగా అతని ప్రక్కన చేరింది

ఈరోజు కొత్తగా ఉన్నారు

ఆ ఒక్క ముక్కే అంది రేవతి

ప్రభు మరేం మాట్లాడకుండా రేవతిని దగ్గరగా తీసుకుని ఆమె ఒడిలో తల పెట్టాడు ఎంతో రిలాక్స్‌గా ఉంది ప్రభుకు రేవతి భర్తను లాలిస్తున్నట్లుగా అతని తలను నిమురుతూ అలాగే ఉండి పోయింది

ప్రభు మనసంతా ఆదోలా ఉంది

సాయంత్రం హాస్పిటల్‌లో జరిగిన సంఘటన విశ్వనాథం మాటలు ఇంకా కళ్ళముందు మెదులుతున్నాయి

డాక్టర్ మీ ట్రీట్ మెంట్‌లో లోపం చూపించ లేనుగానీ అందరినీ సమదృష్టితో చూసే మీ మంచితనంతో ఏకీభవించ లేక పోతున్నాను మాలాంటి డబ్బున్న వాళ్ళు వందలకు వందలు ఇస్తారు అటువంటి మాకు ప్రత్యేకమైన గదులుంచ కుండా పేదలతో సమానంగా వారి గదులు ప్రక్కనే మావీ ఉంచారు అన్ని గదులూ

ఒకేలా ఉంటే వాళ్ళకూ, మాకూ తేడా ఏముంది?

ఊరులో వ్యాపారస్తుడిగా పేరున్న విశ్వనాథం అలా అనగానే ఖంగు తిన్నాడు ప్రభు

ప్రభు హాస్పిటల్‌లోని పన్నెండు బెడ్‌ల గదులు ఒకేలా ఉంటాయి శుభ్రంగా ఉంటాయి పేద వాడైనా సరే డబ్బున్న వాడైనా సరే ప్రభు దృష్టిలో తేడాలు లేవు అందరినీ సమానంగా చూస్తాడు ఒకే ట్రీట్ మెంటు అందరికీ ఫీజు తక్కువిచ్చే పేదలను చులకనగా చూడడం వందలు, వేలు ఇచ్చే ధనికులకు అట్టహాసాలు చేయడం ప్రభుకు ఇష్టం ఉండదు ఎవరు ఎంత ఫీజు ఇచ్చినా తీసుకుంటాడే తప్ప తక్కువయిందని మళ్ళీ అడగడు అందుకే డాక్టర్ ప్రభు అంటే అందరికీ ఇష్టం

డాక్టర్ ప్రభుకు తోడుగా ఉండే డాక్టర్ మూర్తి కూడా ప్రభు పద్ధతిలానే నడుస్తాడు

జరిగింది నెమ్మదిగా రేవతికి చెప్పాడు

రేవతి చిన్నగా నవ్వి వేదాంత ధోరణిలో నచ్చ చెప్పి ప్రభు చేత నవ్వించింది

అందరూ ఒకేలా ఉంటే సృష్టిలో తేడాలెందు కుంటాయి

* * * * *

పేషంట్లిద్దరికి సీరియస్‌గా ఉండడంతో డాక్టర్ ప్రభు మూర్తి ఆ రాత్రంతా హాస్పటల్‌లోనే ఉండి పోయారు ఒక రూంలో ఖరీదైన జబ్బుతో విశ్వనాథం మూలుగుతున్నాడు మరో రూంలో కష్టాలతో కన్నీళ్ళతో మగ్గిపోయిన అస్థి పంజరం లాంటి పరందామయ్య తను పోతే ఇద్దరమ్మాయిలు ఏమై పోతారు ఒక్క కొడుకు భుజం మీద అన్ని బాధ్యతలు ఎలా పెట్టగలను అనే బెంగతో మూలుగు తున్నాడు

డాక్టర్ ఎంత డబ్బయినా ఖరవాలేదు మా డాడీని బ్రతికించండి డబ్బు కట్టలు పైకి కనిపించేలా హడావిడిగా తిరుగుతున్నాడు విశ్వనాథం కొడుకు ప్రభుకు తెలుసుఅతనెందుకు హైరానా పడుతున్నాడో వీలునామా ఇంకా రాయలేదు విశ్వనాదం

డాక్టరు గారూ మానాన్నను మానుండి దూరం చేయకండి నాన్న లేకపోతే నేనూ, అక్కా చెల్లి అనాథలవుతాం కన్నీళ్ళతో చేతులు పట్టుకుని ప్రాధేయ పడుతున్నాడు పరంధామయ్య కొడుకు

డాక్టర్ ప్రభుకు తెలుసు పరంధామయ్య పరిస్థితి

పరంధామయ్య ఓ ప్రైవేటు కంపెనీలో గుమస్తా ఇద్దరమ్మాయిలు ఒకకొడుకు చాలీ చాలని జీతం భార్య పోయినప్పటి నుండి పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు ఒక్కగానొక్క కొడుకును డిగ్రీ వరకూ చదివించాడు డిగ్రీలంటే యూనివర్సిటీలు ఇస్తాయి గానీ ఉద్యోగాలు ఇవ్వవు కదా! తండ్రికి తోడుగా ఉండడానికి ఒక బట్టల షాపు నుండి నమ్మకం మీద చీరలు షర్టు, పేంటు గుడ్డలు తీసుకుని సైకిలు మీద పెట్టుకుని ఇంటింటికి తిరిగి అమ్మి కొంత సంపాదిస్తున్నాడు కొడుకు

డబ్బు మనుష్యులను వేరు చేస్తుంది గానీ తన సమక్షంలో ఉన్నంత వరకూ తనకు ఇద్దరూ సమానమే ఇద్దరూ కోలుకోవాలి అను కున్నాడు డాక్టర్ ప్రభు

ఆ మర్నాడు ఉదయం పది గంటలకు విశ్వనాథం పరంధామయ్యలు కళ్ళు తెరిచారు గండం గడిచింది ఓ వారం రోజుల్లో పూర్తిగా కోలుకుంటారు అన్చెప్పాడు డాక్టర్ ప్రభు

ఫ్లాస్కు పట్టుకుని వచ్చింది రేవతి

డాక్టర్లు ఈ పూటైనా భోజనం చేస్తారా

అని ఇద్దరికీ కాఫీ ఇచ్చింది

చెల్లెమ్మా డాక్టర్ ప్రభు శిష్యరికంలో బాగా పైనవుతున్నాను ఎటువంటి జబ్బయినా సరే అతని చేయి తాకగానే మాయమవుతుంది అన్నాడు డాక్టర్ మూర్తి

ఇంతలో లోపలకు వచ్చాడు విశ్వనాథం కొడుకు

మీ ట్రీట్ మెంట్ సూపర్బ్ అని వందరూపాయల నోట్లు కొన్ని టేబిల్ మీద పెట్టాడు

డాక్టర్ ఇంత డబ్బు ఇస్తున్నందుకు మా లాంటి వాళ్ళకు ముందు ముందు సపరేట్ రూంలు ఏర్పాటు చేయండి

ఎంత నిర్లక్ష్యం ఆ మాటల్లో

లోపలకు కంగారుగా పరుగెత్తు కొచ్చాడు పరంధామయ్య కొడుకు

రావడం తరువాయి ప్రభు పాదాలను పట్టుకో బోయేడు ప్రభు వారించాడు

అతని కళ్ళల్లో నీళ్ళు

డాక్టరుగారూ! మీ మేలు ఈ జన్మలో మరువ లేము మా నాన్నకు పునర్జన్మ ఇచ్చారు అన్నాడు

పరంధామయ్య కొడుకు బాగ్‌లోంచి పేకెట్ తీసి దానికి వందరూపాయల నోటు జత చేసి ఇచ్చాడు

డాక్టరు గారూ! మీరిచ్చిన ట్రీట్ మెంట్ ఖరీదైనది కానీ అంత డబ్బు ఇవ్వలేను మా కుటుంబ పరిస్థితులు మీకు తెలిసినవే మీ మంచితనం తెలిసే నాన్నను మీ దగ్గర ఉంచాను డబ్బు ఇవ్వక పోయినా మీ పేరు చెప్పుకుంటాం

డాక్టర్ ప్రభు భుజం తట్టేడు

పేకెట్ విప్పి చూసాడు

ఓ నేత చీర ఖరీదు యాభై రూపాయలు

రేవతీ ఈ చీర కట్టుకో అన్నాడు ప్రభు

రేవతి చిన్నగా నవ్వి గదిలోకి వెళ్ళింది

ఐదు నిముషాల తర్వాత బయటకు వచ్చింది

పరంధామయ్య కొడుకు కళ్ళల్లో కన్నీళ్ళు అవి కొండంత తృప్తితో వచ్చాయి

డాక్టర్ ప్రభు విశ్వనాదం కొడుకుతో చూడు మిష్టర్ డాక్టర్లందరూ డబ్బుకు దాసోహమని నీ నమ్మకం డబ్బు కంటే ముఖ్యమైంది నమ్మకం సమదృష్టితో చూడడం డాక్టరుగా నా ధర్మం మీ డాడీని పరందామయ్యను ఒకేలా చూడడం వలన ఇద్దరూ ఒకేసారి కోలుకో గలిగారు డబ్బును చూసుకుంటే ఇంకో నెల రోజులు మీ డాడీని ఇక్కడే ఉంచగలను డబ్బుకు తగిన ప్రత్యేక మైన ఏర్పాట్లు కావాలంటే మరోసారి నాదగ్గరకు రావొద్దు

అని ఖచ్చితంగా చెప్పి మూర్తి నేను ఇంటికి వెళ్ళి వస్తాను నేను వచ్చిం తర్వాత నీవు వెళ్ళు అని రేవతితో బయటకు నడిచాడు

పరంధామయ్య కొడుకు చేతులెత్తి నమస్క రించాడు

విశ్వనాథం కొడుకు తప్పు చేసిన వాడిలా తల వంచేడు □




